

బీఆర్‌ఎస్‌లో చేరిన యూత్ నాయకులతో ఎమ్మెల్యే హరిప్రియా నాయక్



సింగారంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# రాష్ట్ర అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి

- ఐటీ రంగంలో బంగారు భవిష్యత్
- ఇల్లెందు ఎమ్మెల్యే హరిప్రియా నాయక్
- బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

బయ్యారం, నవంబర్ 21 : రాష్ట్ర అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలని బీఆర్‌ఎస్ ఇల్లెందు అభ్యర్థి ఎమ్మెల్యే హరిప్రియా నాయక్ అన్నారు. జగ్గుతండాకు చెందిన యూత్ నాయకులు మండా నాగరాజు, వేమిశెట్టి రాజేందర్, కత్తి భరత్, హనుమంతుల వేణు, జలగం ప్రవీణ్, చలేంద్ర నాగేశ్, పోతుగంటి గణేశ్, నీలరపు సంపత్ మంగళవారం కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...నాడు వెనక పడ్డ తెలంగాణ ప్రాంతం నేడు సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి చెంది దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు. రాష్ట్రంలో ఐటీ రంగం ఎంతగానో డెవలప్ అవుతుందని, అందువల్లనే అనేక మంది వ్యాపారవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెడుతున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి భావితరాలకు బంగారు భవిష్యత్తును ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలని, రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపునకు యువత కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాతా గణేశ్, నాయకులు వెంకటకృష్ణ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారం

బయ్యారం : మండలంలో బీఆర్‌ఎస్ శ్రేణులు జోరుగా ఇంటింటా ప్రచారం చేశారు. జగ్నతండాలో జడ్పీ చైర్ పర్సన్ ఆంగోత్ బిందు ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. సింగారంలో ఆత్మ కమిటీ జిల్లా సభ్యుడు శ్రీనూ నాయక్, బాలాజీపేటలో ఆర్వీ, ఇర్సులాపురంలో ఎనుగుల ఐలయ్య, ఉప్పలపాడులో లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు.

# కాంగ్రెస్ వస్తే రాష్ట్రాన్ని దోచేస్తరు..

- అందుకే అధికారం కోసం ఆరాటం
- కాంగ్రెస్‌లో కష్టపడే వారికి గుర్తింపు లేదు
- బీఆర్‌ఎస్ నాయకులు రాంచంద్రూనాయక్, బాలూ చౌహాన్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న రాంచంద్రూనాయక్, బాలూ చౌహాన్

బయ్యారం, నవంబర్ 21 : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని దోచేస్తారని బీఆర్‌ఎస్ జిల్లా రాంచంద్రూనాయక్, బాలు చౌహాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. స్వరాష్ట్రాన్ని బీఆర్‌ఎస్ సర్కారు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందన్నారు. సీఎం కేసీఆర్ దేశంలో తెలంగాణకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని తెలిపారు. కాంగ్రెస్ మాయ మాటలతో అధికారంలోకి రావాలని, రేవంత్‌రెడ్డి, పొంగులేటి రాష్ట్రాన్ని దోచుకునేందుకు కాచుకొని ఉన్నారని విమర్శించారు. అందుకే పొంగులేటి కనకయ్య లాంటి బానిసలకు టికెట్లు ఇప్పించుకుంటున్నారని ధ్వజమెత్తారు. డబ్బు గర్వంతో పొంగులేటి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని, ఆయనకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. కాంగ్రెస్‌లో కష్టపడేవారికి స్థానం లేదని కేవలం బానిసలకే పెద్దపీట వేస్తున్నారని దుయ్యబట్టారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన ఇల్లెందులో గులాబీ జెండా ఎగరడం తథ్యమన్నారు. నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిన హరిప్రియా నాయక్ మరోమారు గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గానికే తలమానికంగా నిలిచే సీతారామ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి అన్ని మండలాలకు సాగు నీరందించే బాధ్యత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాతా గణేశ్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఎంపీటీసీ భద్రయ్య, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు కోట్యానాయక్, రమేశ్‌నాయక్, నాయకులు ఐలయ్య, లక్ష్మణ్ నాయక్, ఆర్వీ, వీరన్న, శివాజీ పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లో కొనసాగుతున్న వలసల పర్వం

### పార్టీలోకి ఆహ్వానించిన పుట్ట మధూకర్

మహదేవపూర్, నవంబర్ 21 : బీఆర్‌ఎస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతున్నది. మంథని పట్టణంలోని రాజగృహలో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు సూరారం గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు, 30 మంది యాదవ సంఘం నాయకులు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కూరతోట రాకేశ్ ఆధ్వర్యంలో 40 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పుట్ట మధూకర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గొర్రెల పెంపకందారుల సంఘం చైర్మన్ మేకల లక్ష్మణ్, బియ్యం కొమురయ్య, జాగరి కిష్టయ్య, పర్శవేన గట్టయ్య, పిడుగు కుమార్, స్వామి, దేవేందర్, మహేశ్, జక్కుల సంతోష్, ముల్కల చిన్న మల్లయ్య, మేకల మహేశ్, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు అలీంఖాన్, బీఆర్‌ఎస్ నాయకులు, నీలారపు శ్రీధర్, రవిసాగర్, సుంకె మధు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మహాముత్తారంలో..

మహాముత్తారం : మండలంలోని కొర్లకుంట గ్రామానికి చెందిన పలువురు మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి పుట్ట మధూకర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నునావత్ రాజశేఖర్, లావుడ్యా అర్జున్, అజ్మీరా బాలూనాయక్, భూక్యా సమ్మయ్య, అజ్మీరా వెంకట్రామ్, బాలచందర్, వినోద్, భూక్యా రవీందర్, నునావత్ రాము, చంద్రశేఖర్, లావుడ్యా భాస్కర్ బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర నవీన్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ సోమశాంతకుమార్, ఉప సర్పంచ్ ఆలోత్ తిరుపతి, సింగిల్ విండో డైరెక్టర్ అల్లాఉద్దీన్, వెంకట్రామ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా శ్రీను



బయ్యారం, నవంబర్ 21 : బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన నాయిని శ్రీను నియమితులయ్యారు. ఎమ్మెల్యే అదేశాలతో మండల అధ్యక్షుడు తాతా గణేశ్ మంగళవారం నియామక పత్రాలు అందించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీను కీలకపాత్ర పోషించారన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యేకు శ్రీను కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.

## పీవోడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి మృతి



అనసూర్య (ఫైల్)

కేసముద్రం, నవంబర్ 21: మండలంలోని ధన్నసరి గ్రామానికి చెందిన పీవోడబ్ల్యూ నాయకురాలు బొమ్మనబోయిన అనసూర్య (55) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. కేసము ద్రంలో ఆమె మృతదేహం వద్ద సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నివాళులర్పించి అం తిమయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వెంకన్న, ఎస్కే బాబు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసం పోరాడుతున్న బహుజన బిడ్డ పుట్ట మధు

కాటారం, నవంబర్ 21 : పేదల కోసం పోరాడుతున్న బహుజన బిడ్డ పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి కోరారు. మంగళవారం మండలంలోని బయ్యారంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి మ్యానిఫెస్టో గురించి వివరించారు. బీఆర్‌ఎస్‌ను మళ్లీ అధికారంలోకి తేవాలని, మంథనిలో ప్రజలకు చేరువగా ఉంటున్న పుట్ట మధును ఆశీర్వదించాలన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేశ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పంతకాని సడవలి, ఐత శకుంతల పాల్గొన్నారు.




ఓటుపై అవగాహన ర్యాలీ తీస్తున్న మున్సిపల్ సిబ్బంది

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

డోర్నకల్, నవంబర్ 21: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్ అన్నారు. మంగళవారం డోర్నకల్ రైల్వే స్టేషన్ నుంచి గాంధీ సెంటర్ వరకు ఓటు హక్కు నమోదుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అన్నారు. డోర్నకల్ పట్టణంలో వందశాతం ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో మెప్మా, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.




కొవ్వొత్తులతో ర్యాలీ తీస్తున్న మున్సిపల్ కమిషనర్ ఆలీ, సిబ్బంది

## కొవ్వొత్తులతో అవగాహన ర్యాలీ

డోర్నకల్: ఓటు హక్కు నమోదుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ డోర్నకల్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రైల్వేస్టేషన్ నుంచి గాంధీ సెంటర్ వరకు నినాదాలు చేస్తూ మున్సిపల్, మెప్మా సిబ్బంది ర్యాలీ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శంకర్‌నాయక్, సీహెచ్‌వో వీరబాబు, మున్సిపల్ హెల్త్ అసిస్టెంట్ అహ్మద్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

# మానుకోటపై గులాబీ జెండా ఎగరేద్దాం

నెల్లికుదురు, నవంబర్ 21: మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను గెలిపించి మానుకోటపై గులాబీ జెండాను ఎగరవేద్దామని పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ సహకారంతో శంకర్‌నాయక్ 10 ఏళ్లలో మానుకోటను అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో రైతులు 24 గంటల కరెంట్, రైతుబీమా, రైతుబంధు పథకాలతో ఆనందంగా వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపారని, ఇదే స్ఫూర్తి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మండల ఉపాధ్యక్షుడు పులి రామచంద్రు, నెల్లికుదురు పట్టణ అధ్యక్షుడు జీ ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి హెచ్ అశ్విన్, నెల్లికుదురు సొసైటీ డైరెక్టర్ సలుగు శ్రీను, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ రెహమాన్, పులి ప్రభాకర్, విజయ్, నల్ల మల్లయ్య, హెచ్ ఎల్లయ్య పాల్గొన్నారు.